కడవెలుగు

పూడిపెద్ది వెంకట రమణయ్య

ఇలువరం తలుపు ఉతకలో కెత్తి మెల్లగా వడకుతూన్న చేతులతో ఒత్తిలిగించేడు. నడుముకు వంగింది నడుం రెండుగా వయోభారాన. తలుపుతీయగానే ఒక్కమారుగా మొగాన కొట్టిన ఆప్రొద్దుటి వెలుగులో వాని వెలుగుతక్కువకన్నులు తపాతపా రెప్పలు కొట్టుకున్నాయి. జంకుజంకుగా తలుపోరకు చేజాచి పొట్టిచేపాటికఱ్ఱ దొరకబుచ్చుకొని తడబడుతూన్న అడుగుల మీద ఊగులాడుతూన్న శుష్కశరీరంతో తలుపీవల మంటివాకిట్లో నిలబడ్డాడు. పండి బట్టతలబడ్డ తల ఊతలేకుండా ఊగులాడుతూంది.

"అప్పుడే యెవరో కళ్లాపు చల్లి ముగ్గులు పెట్టేరు" అన్నాడు తేలీ మునిగిపోతూన్న హీలుతక్కువగొంతుకతో. మూటగా ముడుచుకొని గుమ్మంలో కూర్చున్నాడు, ఇలువరం గోడకు చేరబడి. ఎనభైయేళ్లే ఉంటాయో ఆచుట్టుప్రక్కలే ఉంటాయో శరీరాన చర్మమూ, ఎముకా తప్ప తక్కినవన్నీ కర్పూరంలాగు హరించిపోయాయి వాడుబారిన ఆముసలికన్నులే కాస్త మిలమిలలాడేయి. ఆకమ్మని కళ్లాపుపరుపూ, దాని మీద రంగవల్లి కాచిత్రరచనా! కంసాపుదేరిన ముసద్దీ కూడా అంత తీర్చినట్టు ఆముగ్గుతీవలు గీయలేడు అనుకున్నాడు ముత్యాలు. ఆముసలిచట్టంలో కాస్త యౌవనపుఛాయలు కదలేయి.

"నీనో? నేనో?" అన్న మూల్గులాటి కేక గుడిసెగర్భంలోనుండి ఈవలకు ధ్వనించింది. తలకూడా అటు త్రిప్పకుండా విన్నాడు ముత్యాలు. "ఏమో, ఎంతకాలమిలాగు బాధపడాలో ఈముసలిది. దాని ధర్మమా అని దానమ్మ కాస్త కనిపెడుతూందికాబట్టి సరిపోయింది గాని లేకపోతే ఎవరి కెవరు?" అని పైకే మాట్లాడుతున్నాడు.

"అబ్బాయీ! రారా నాయనా?" అన్న కేక గుడిసెలోనుండి పైకి బలిమినీడ్చినట్టు ఈవలకు కొనసాగింది.

"అబ్బాయి! ఎక్కడి అబ్బాయి! ఇక్కడకు నూటయేబది, లేదా రెండువందలమైళ్ల దూరంలో నున్నాడు. నీపిలుపు నాకే వినబడలేదు...వినిమాత్రం ఏంచేస్తాను? నాకైనా కాలూ చెయ్యీ స్వాధీనంలో నున్నాయి గనకనా?...కనకం! ఏం కావాలి?" వరమిచ్చే దేవుడులా గడిగేడు ఆచీకుముసలి భార్య కనకమ్మ నుద్దేశించి. పొక్కిన మంటినేలా, కుక్కివడ్డ నులకమంచంలో గోనె పరచికొని పడుక్కుంది కనకమ్మ. శరీరమూ, ఆమెకట్టుకున్న పాతగుడ్డాకూడా ఒక్కలాగే శిథిలాలయి చితికిపోతున్నాయి. ఆమె కనుగొల్కులలో నున్నాయి ప్రాణాలు, అంతా వట్టికఱ్ఱేను. కాలు చేయి కదపడానికి కూడా అవకాశం లేనంత బలహీనంగా ఉంది. ఆమె అనిన ఆ రెండు మాటలూకూడా వెనుకటి అలవాటున ఆమెగొంతు వెడలినవేగాని సార్థకాలు కావు.

వంగిననడుం మరింత వంచి "కనకం!" అన్నాడు ముత్యాలు. ఆ పిలుపులో నిరాశా, నిర్వేదం ధ్వనించేయి. వాని చూడ్కు లెటు ప్రసరించేయో చేతిలోని కఱ్ఱ ఎవరో ఊచినట్టటూ యిటూ ఊగింది. నిట్టూర్పుకూడా ముసలిదై ముడుచుకొనిపోయింది వాని బొక్కినోటిలో. "ఎందుకిస్తాడో భగవంతుడింత దీర్ఘాయువు? పోనీ నాలాగు ఈమాత్రం శరీరదార్ఢ్యమేనా లేదాయ".

"కనకం"-మరొకసారిపిల్చేడు మంచంపైపునుండి తలయీవలకు త్రిప్పి. పలుకలేదామె. నిద్దురలో పలవరించిందేమో ఇందాక.

"తాతా! చల్దికూడు" అంది వీథిలోనుండే కంచంతో కూడుపట్టుకొని దానమ్మ.

ముత్యాలు ఆత్రంగా యీవలకు వచ్చేడు. ఆమె తెచ్చిన చెంబులోని నీళ్లతో మొగమూ చేతులూ కడుక్కొని, యీవల మట్టివాకిట్లో ముగ్గుమీద కంచం పెట్టుకొని, దానిదగ్గర కూర్చున్నాడు. ఎడమచేత నంజుడు పట్టుకొని నాకుతూ కుడిచేత చల్దికబళాలు ఒక్కొక్కటీ దిగవేస్తున్నాడు. అంతవరకూ వాని నల్లాడించిన ఆకలికాస్త మందగించింది. నంజుడునాకి లొట్టలువేస్తూ "దానమ్మ, కనక మెలాగుందో చూస్తూ. నేను పిలిస్తే పలుకలేదు. నిద్దరకాబోలు" తిరుగా అన్నం తింటున్నాడు. ఉదయపు టెండలో వెన్న డప్పలాగు వేడెక్కుతూంది. మూడువంతులు కూడు ముగించేడు. ఊపిరి సర్దుకుంది, ఆపేడు తినడం. లోపలనుండి కంయిమని కేకేసింది. దానమ్మో! కనకమో! తాతా, తాతా అని ఆక్రంగా పిలుస్తూంది దానమ్మ!

ధీమాగా "ఏమట"న్నాడు ముత్యాలు.

"అవ్వకదలదు! మాటాడదు! చచ్చిపోయిందికాబోలు."



"చచ్చిపోతే బ్రతిగిందన్న మాటే. దాని కష్టాలు గట్టెక్కుతాయి." అంటూ మిగిలిన అన్నం మ్రింగేశాడు.

"చూడు తాతా! నామాటబద్ధం కాదు. కళ్లగట్టేసింది. వాళ్ల పెంటమ్మను పిలుచుకొచ్చి చూడమంటూనుండు" అంటూ దానమ్మ పొరుగింటికి వెళ్లింది.

"మేలే. ఆమెబాధా నాబాధాకూడా ముగుస్తాయి. ఇతరులకు భారమయిన తరువాత ఇక జీవించి ఏం సుఖం? ఇంతకూ జీవించి ఆమెగాని, నేనుగాని ఏంచెయ్యాలి?"

పండ్లసందులలో నాల్క చొనిపి మెతుకులు లాగికొని చప్పరిస్తూ నేలచూచేడు. తనలో తా నేమేమో అనుకుంటూ కఱ్ఱ సంధిస్తున్నాడు లేరడానికి. గుడిసెలోనుండి దానమ్మా, పెంటమ్మా కనకమ్మశరీరం మోసుకుంటూ ఈవలకు వచ్చేరు. ఆచేరువనున్న కానుగ చెట్టుక్రింద గోనెవేసి ఆమె నక్కడపడేసి తాతవద్దకు వచ్చి నిలబడ్డారు.

“అయిందీ? దాని యాతన ముగిసిందీ? బాగానే ఉంది. ఆమె ధన్యురాలు. ఆమె చచ్చిపోవడం కాదు, బ్రతగబోయింది. నాకేమీ విచారం లేదు. ఒకవేళ యీ పాడుకన్నులనుండి నీటిచినుకులు రాలినా ఆనందబాష్పాలనుకోండి.” అంటున్నాడు ముత్యాలు ధీమాగా నవ్వుమొగంతో. ఏదో భారం తనమీదనుండి దిగబడ్డట్టు విశ్రామం సూచించే సుఖపునిట్టూర్పులు వెడలిస్తున్నాడు. చాలకాలంనుండీ ఎదురుచూస్తూన్న ఆనంద సమయ మాసన్నమయినట్టు నిండుగా మాటాడుతూ పండు ముత్తయిదువ పచ్చని చిలుకలా ఎగిరిపోయిందన్నాడు. మంచిది. మంచులాగు నిష్కల్మషమయిన జీవం కరగించుకుం దన్నాడు. ఆమె అమాయికురాలు, శాశ్వత స్వర్గసుఖ మనుభవిస్తుం దన్నాడు.

ముసలివాడు ముగ్ధుడయి ప్రాణవాయువు స్తంభించుకుంటాడేమో అనుకున్నారు కొందరు. వలవలా విలపిస్తాడేమో అనుకున్నారు కొందరు. శరీరం నిలుపుకో గలడో లేడో అని శంకించేరు కొందరు.

ముత్యాలు మంచివాడు. వారి దాంపత్యం అనాది సిద్ధంగా అత్యనుకూలంగా సాగివస్తూంది. వాళ్లు అలా ఆగూటిలో గువ్వలజంటలాగు కూడిఉన్నా రేనాడామో. ఆపల్లెఅంతా వారిని పార్వతీపరమేశ్వరును చూచినట్టు చూచేవారు. అప్పుడుమొదలు రాత్రి జాము వేళ దాటేదాకా ఆముసలి ముత్యాలును వచ్చిచూచి వెళుతున్నారు ఎందరో ప్రజ. ఒకటిరెండు చేరువగ్రామాలనుండి కూడా వచ్చివెళ్లేరు ప్రజ. అందరితోటీ అతి ధైర్యంగా మాటలాడుతూ ఆమెకు ధన్యవాదాలు చదువుతున్నాడు. ఆమెనుగూర్చిన విచారము తన కిక లేదు, తాను హాయిగ నిద్రపోవచ్చు ననుకొని ఆ చీకటి గుడిసెలోకి వెళ్లేడు.

దాసమ్మ వానిప్రక్క దులిపి పరచి ప్రమిదలో వత్తివేసి దీపంవెలిగించి, “తాతా, కూడు తింటావా?” అని అడిగింది.



“అప్పుడే యెవరో కళ్లాపు
చల్లి ముగ్గులు పెట్టేరు”
అన్నాడు.

కోడికునుకుగా నిద్రపోతున్నాడు, త్రుళ్లిపడి మేల్కొంటున్నాడు. మెలకువరాగానే ఒకసారి వాని హృదయం తేలికగాను, ఇంకొకసారి భారంగానూ తోచేది. ఒకటి రెండుసార్లు మూల్గేడు. పొరుగువాళ్లు తెలిసిఉంటే వినేఉంటా రాధ్వని.

ఉదయాన్నే లేవగానే 'కనకం' అనేదే మొదటి పిలుపు. ఒక్కొక్కనాడు రాత్రిమీరేక నిద్ర తెలివివస్తే ఊతంగా 'కనకం' అని పిలిచేవాడు ముత్యాలు. ఆమె పలికేది. ఏవో కబురులనుకునేవారు.



“ఊఁహుఁ! వద్దు. కడుపు నిండుగా ఉంది. నాకు ఆకలేకాదు. ఏబాధాకూడా లేదు. హాయిగా పడుక్కొని ఈరేయి నిద్రపోతాను. రాత్రి మించుతూంది. దానమ్మా, నీవు వెళ్లు. మాకోసం చాలా శ్రమపడ్డావు. ఈ ముసలినోటిదీవన లూరకపోవులే. నీ వెంత దాన వవతావో చూడు” అంటూ ఆ నులక కుక్కిలో పడుక్కున్నాడు.

పడుక్కోగానే మొదటితలపు - “ఈవార్త అబ్బాయికి చేరుతుందో చేరదో!” పైకే అన్నాడు.

“ముత్యాలు ఆత్రంగా యీవలకువచ్చేడు.”

రెండు శబ్దాలతో ఒకే కంఠంతో. దానితో వారిరువురకూ చిత్తశాంతి చేకూరేది కాబోలు, తిరుగా కోడి కూసేదాకా ఇద్దరూ కొట్టేసిన పాముల్లాగు పడుక్కునే వాళ్లు.

ముసిలాడి నోరు కనకాన్ని ధ్వనించింది. కన్నులు మూసికొనే ఉన్నాడు. కథ ఏదో చెప్తున్నాడుకాబోలు, గొణుగుబోయే మాటలతో కనకాన్ని ఉద్దేశించి త్రుళ్లి పడిలేచి మంచంనడుమ వంగికూర్చున్నాడు. కన్నులు నులుముకొని, కనకంమంచంకోసం ఆమె పూర్వం పండుకొనే మూలకు అపనమ్మకంగా చూచేడు. "కనకం! కనకం" అని గట్టిగాపిల్చేడు... "ఆఁ! నిద్రలేదు. మూల్గు వినబడుతూందే. కనకం! పిలుస్తే పలకవూ" అన్నాడు అతిజాలిగా. ఆ లేతవెలుగుదీపం ముడుచుకుపోయినట్టయింది. లేచి నేలతడవి కాళ్లూది నిలచేడు. మంచంక్రిందపడిఉన్న చేతికఱ్ఱ పుచ్చుకొని ఆమె ఉందేమోనని అటువైపు వెళ్లేడు.

"లేదు! అయ్యో లేదు. అమావాస్యరాత్రి. ఆమెకు చీకటి లక్ష్యంలేదు, నాకు తెలుసును. అప్పుడు చీకటేకాకుండా పెద్దగాలివానకూడ. జంకకుండా పొలానికి వెళ్లింది అర్ధరాత్రివేళ. ఇప్పుడు - పొలానికి వెళ్లిందా?...పొలంలేదే!...వెతగాలి. ఆమె చీకట్లో ఏమయిపోతుందో!...ఇక్కడెక్కడేనా ఉందేమో. "కనకం!" నిలబడ్డాడు. ఆమెపలుకుకోసం ఆలకించేడు. "ఏమయి ఉంటుంది! ఒకనాడు ప్రొద్దున్నే లేచి పొరుగుపల్లె వెళ్లిందికాదూ, వాళ్ల మేనగోడలుంది చూచివస్తాననుకుంటూను. ఆవేళ పగలుకాబట్టి నాకు ధైర్యంఉంది. రాత్రివేళ-అంధకారం-కుక్కేమోనక్కేమో-ఒంటికత్తె-అబ్బాయిఉంటే - ఉంటేమాత్రం నాకు కనకంమీదనున్న ప్రేమ వాడికుంటుందీ...ఏదీ? ఏనాడాయ వెళ్లిపోయాడు! కనకం...."గదిఅంతా అటూయిటూ చూచేడు. గోడను చిలుకకొయ్యనుండి వ్రేలాడుతూంది త్రాడుతో ఒక చిన్న పాతలాంతరు. అదే మెల్లగా అడుగులు పెట్టుకొనివెళ్లి ఆలాంతరు తీసేడు. దాని కొకవైపు అద్దంలేదు. అంతా త్రుప్పుపట్టి మెరమెరలాడుతూంది. మసిబొడ్లూ, సాలెపట్లూతో నిండి ఉన్నాయి దాని తలా, మూలలూను. దానిలో ప్రమిదదీపం మెల్లగా చొనిపేడు. పక్కమీద పరచిన పాతగుడ్డ తీసి పైమీద కప్పుకున్నాడు. ఒకచేత లాంతరు, రెండవచేత చేపాటికఱ్ఱా పట్టుకొని ఇలువరం విడచి యీవలకు వచ్చేడు.

పదిపదిహేనేళ్లవుతుంది. ముత్యాలు వీథిలో నడిచీ? ఏంవీథి! పల్లెబాట గోతులూ గోర్జాను. రంయిమని రావిచెట్టుకొమ్మస్తూంది గాలి. ఆచెట్టు తొఱ్ఱిలో గుడ్లగూబ గూపెట్టింది. ఎట్రింత అవ్వలి కళ్లంకాపులకు మనిషిజాడ గలగలశబ్దంతో తెలుపుతూంది. ఎక్కడా లేని సత్వం ఆ ఎండుకాళ్లలో ప్రవేశించింది. అక్కడా అక్కడా నిలచి "కనకం కనకం" అన్న ఆత్రపు బోసి నోటిపిలుపు ఆనిశ్శబ్దహృదయాన్ని గుండులాగు దూసుకుంటూంది. తల వ్రేలవేసికొని తలపులు నోటబెట్టుకొని తడవికొంటూ దాటుకుంటూ పోతున్నాడు ముత్యాలు.

"ఎవరది?" మెలకువవచ్చిన కళ్లపుకాపొకడు గద్దించి ఆవెలుగు నుద్దేశించి గట్టిగా అడిగేడు. ఏదో ఋదులాడిన ట్టాదీపకళిక చలించి చీకటితో చలంతాలాడుతూంది.

ముసలి ముత్యాలు "కనకం! కనకం!" అని జాలిగా ధ్వనించి ప్రతిధ్వనించేడు.

తన తోటి పాలికాపును లేపేడు ఆకళ్లంకాపు. "ముసలాడు దేనికో దేవులాడుతూ వస్తున్నాడురా" అన్నాడు ఆశ్చర్యంగా. రెండవవాడు నిద్రలేచి ఆవులించి కళ్లునులుముకుంటూ తాత వెలుగువైపుచూచి "ఆఁ ఆఁ! ముత్యాలుతాత! ఇదేమిటిచెప్మా, చీకట్లో ఇలా వస్తున్నాడు."

"ఎవరఱ్ఱా పాలికాపులూ! కనకంగానీ వచ్చిందా మీ కళ్లంకడకు?"

పాలికాపు లిద్దరూ ఒకరిమొగ మొకరు తెల్లబోయిచూచుకున్నారు. "తాతా, ఏమిటంటావు?"

"కనకం! కనకం!"

"కనక మెక్కడ?......"

"ఇక్కడకు రాలేదూ?"

"వీనికి మతి చలించింది."

"మరి నేనొక్కడనూ ఆగుడిసెలో పడుక్కోగలనా? అరవై యేళ్లయింది. కనకాన్ని గడియసేప



"లేదు తాతా! ఆమెవస్తుందిలే, ఇంటికిపోయి పడుక్కో."

యినా విడిచియొరగను. ఎక్కడుంది, మీపశువుల సాలలో నుందా?"

"లేదు తాతా! ఆ మేవస్తుందిలే. ఇంటికిపోయి పడుక్కో"

"నే నెలా వెళతాను, కనకం లేకుండా? కనకం దొరకాలి, నే నింటికి వెళ్లాలి. ఏదీ కనకం? ఇటు వచ్చిందా లేదా? ఆసంగతి మొదటచెప్పు. కనకం! కనకం!"అని గట్టిగా గొంతెత్తి పిలుచుకుంటూ కళ్లందాటి వెళిపోతున్నాడు. పాలికాపులు భయంగా జాలిగా వానివైపే చూచిచూచి పడుకున్నారు.

నిద్రపోవని రాత్రిపిట్టలలో పిట్టయటు ఆపొలాలంట "కనకంకనకం"అని ఆతడు వాపోతున్నాడు. ఒకప్పుడాపిలుపు ధీమాగా, ఒకప్పుడది వడకి అస్పష్టంగా, ఒకప్పుడది పట్టుదప్పి జాలిగా చడేలేని ఆచీకటివెల్లువను కదలించినట్టు వినబడుతూంది. గొంతే బెదబెదలాడిపోతూంది. కళ్లాలలో ప్రతిచలనం రేకుతూంది.

తెల్లవారడం గుర్తించలేదు. తేలిపోతూన్న కాళ్లను లక్షించలేదు. ఆరిపోయిన లాంతరును విడవలేదు. గద్గదికనైనా సవరించుకోకుండా ఈపిలుపుతో పలికితీరుతుందన్న నిండునమ్మకంతో అన్నిపిలుపులూ అదేదూరానికి, అదేధ్వనితో, అదేశ్రద్ధతో శరపరంపరగా, గుర్తులేకుండా, గురిలేకుండా విసరుతున్నాడు ముత్యాలు.

కనకంవిగ్రహమే వాని కన్నులలో, కనకంపిలుపే వానికంఠంలో, కనకమే కనకమే-"శరీరాన్నయినా విడచి జీవిస్తానుగాని కనకాన్ని విడచి నిలబడతానా!" అన్నపరాకాష్ఠ వాని అడుగులపటిమలో తోస్తూంది. కనబడ్డ పసిబిడ్డనికూడా "కనకాన్ని" గూర్చి అడుగుతున్నాడు.

అసలే మందగించి అలవాటునజ్వలించే ఆజీవదీపశేషం ఆ టులో ఆరాపిడిలో ఆఓపికలో మరింత భగ్గభగ్గుమని కడసారి గుగ్గులపుమంట లెగస్తూంది.

ఏచెట్టుమూలనో, బహుశః తన యిఃవరము చేరుకనున్న కాగుమ్రాకు మొదటనో పట్టువీడి దొరలిపోయిన చొక్కలాంతరు, పట్టువిడవక ప్రక్కను సాగిపడ్డ చేతికఱ్ఱ, శబ్దించకుండా చలించకూడా వాపోయే బోసినోరూ, వెలుగులేక వీడబారిన గాజుకన్నులూ, కనకమయమయినట్టు పాలిపోయి పచ్చబడిన ఒళ్లో ముత్యాలు పడిఉండుట మొదటిసారి దానమ్మ చూచింది.

గ్రామంలో కళ్లాలలో కనక శబ్దప్రతినినదం ఆతరువాత ఎన్నోసార్లు ఎందరకో వినిపించిందట.